మా కలం.. మీ గళం..
# మన గళం
దిన పత్రిక
RNI : APTEL/ 2017/74310

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ   పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర   సంపుటి : 08   సంచిక : 256   బుధవారం   01 - 04 - 2026   పేజీలు: 8   వెల: 4

## నందీశ్వర స్వామికి విశేష పూజ



3లో..

# సరదా వెనుక పొంచి ఉన్న సైబర్ ముప్పు

- ఏప్రిల్ ఫూల్స్ డే సాకుతో సైబర్ నేరగాళ్ల పంజా
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నకిలీ లింకులు, ఆఫర్లు
- అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీసుల హెచ్చరిక




మన గళం డెస్క్ : ఏప్రిల్ 1వ తేదీని ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ ఫూల్స్ డేగా జరుపుకుంటున్న తరుణంలో, సైబర్ క్రైమ్ పోలీసులు ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేశారు. సరదా కోసం స్నేహితులు పంపే ప్రాంక్ లింకులు, ఫేక్ న్యూస్ వెనుక ప్రమాదకరమైన మాల్వేర్ మరియు ఫిషింగ్ ఎటాక్స్ పొంచి ఉన్నాయని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్ మరియు ఇన్‌స్టాగ్రామ్‌లలో "మీరు బహుమతి గెలుచుకున్నారు", "ఈ లింక్ క్లిక్ చేస్తే వింత కనిపిస్తుంది" వంటి ఆకర్షణీయమైన సందేశాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఒక్క చిన్న క్లిక్ మీ వ్యక్తిగత సమాచారాన్ని హ్యాకర్ల చేతికి చిక్కేలా చేస్తుందని వారు హెచ్చరిస్తున్నారు. సైబర్ నేరగాళ్లు ఈ రోజును ఒక అవకాశంగా మలచుకుని వినూత్న పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారు. నకిలీ గిఫ్ట్ వోచర్లు, ఉచిత రీఛార్జ్ ఆఫర్లు మరియు సెలబ్రిటీల పేరుతో వచ్చే నకిలీ వార్తలను నిజమని నమ్మి చాలామంది బాధితులుగా మారుతున్నారు. ఈ లింకులను క్లిక్ చేసిన వెంటనే మీ ఫోన్ లేదా కంప్యూటర్ లోకి తెలియకుండానే హానికరమైన

2 లో..

## నాలందా పట్టాభిషేక వేడుకలో భారత జ్ఞాన వారసత్వం ప్రతిధ్వనుల




- 31 దేశాల విద్యార్థులతో అంతర్జాతీయ ఐక్యత
- సంప్రదాయం-సాంకేతికత కలయికకు నాంది
- రాజగిరిలో ఘనంగా నిర్వహించిన రెండో పట్టాభిషేక వేడుక

రాజగిరి, మన గళం: బీహార్ రాష్ట్రంలోని రాజగిరిలో ఉన్న ప్రఖ్యాత నాలందా విశ్వవిద్యాలయంలో రెండో పట్టాభిషేక వేడుక ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పట్టాలు

2 లో..

## కేరళ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన బీజేపీ




2 లో..

- ఉచిత ఎల్పీజీ, నీటి సరఫరా హామీలు
- మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం
- వృద్ధులు, వితంతువులకు పెన్షన్ పెంపు వాగ్దానం

## గాయపడిన పోలీసులను పరామర్శించిన మంత్రి



- చల్లపల్లి ప్రమాదంలో ఎస్సై, కానిస్టేబుళ్లకు గాయాలు
- ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు
- ప్రభుత్వం తరపున పూర్తి సహాయం హామీ

మంగళగిరి, మన గళం: కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్

2 లో..

## 27 బైకులు స్వాధీనం... ముద్దాయి అరెస్ట్



- ప్రకాశం జిల్లా పోలీసుల చాకచక్యం
- కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి అభినందనలు
- నేరాల నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు

ప్రకాశం, మన గళం: ప్రకాశం జిల్లా పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి 27 బైకులను స్వాధీనం చేసుకుని ఒక ముద్దాయిని అరెస్ట్ చేశారు. వరుసగా చోటుచేసుకుంటున్న

2 లో..

## కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు



- 'రాజకీయ రాబందుల్లా వ్యవహరిస్తున్నారు' అంటూ ఫైర్
- గుజరాత్‌లో రూ.19,800 కోట్ల ప్రాజెక్టుల ప్రారంభం
- దేశ ఐక్యతను దెబ్బతీస్తున్నారంటూ ఆరోపణలు

గుజరాత్, మన గళం : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గుజరాత్‌లోని

2 లో..

## పంచాయతీరాజ్ శాఖకు జాతీయ అవార్డులు.. సీఎం అభినందనలు

- గ్రామాభివృద్ధే రాష్ట్రాభివృద్ధి: సీఎం చంద్రబాబు
- ఐదు కీలక విభాగాల్లో ప్రతిభకు గుర్తింపు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక అభినందనలు

అమరావతి, మన గళం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జాతీయస్థాయిలో అవార్డులు సాధించడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి సంబంధిత శాఖ అధికారులు, ఉద్యోగులను ఆయన అభినందించారు. గ్రామాభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని సీఎం

2 లో..



## నాలందా పట్టాభిషేక వేడుకలో భారత జ్ఞాన వారసత్వం ప్రతిధ్వనుల

అందజేశారు. కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్ సహా పలువురు ప్రముఖులు పాల్గొని వేడుకను మరింత విశిష్టంగా నిలిపారు. ఈ సందర్భంగా 31 దేశాలకు చెందిన 600 మందికి పైగా విద్యార్థులు పట్టాలు అందుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ సందర్భంగా మంత్రి జైశంకర్ మాట్లాడుతూ, నాలందా విశ్వవిద్యాలయం భారతదేశపు ప్రాచీన జ్ఞాన సంపదకు ప్రతీక అని పేర్కొన్నారు. వేల సంవత్సరాల క్రితం ప్రపంచానికి విద్యా కేంద్రంగా వెలుగొందిన నాలందా, నేడు మళ్లీ అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులను ఆకర్షించడం దేశానికి గర్వకారణమని తెలిపారు. ప్రపంచంలోని వివిధ దేశాల విద్యార్థులు ఒకే వేదికపై చేరి విద్యను అభ్యసించడం భారత సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికతతో పాటు సంప్రదాయ విలువలు సమానంగా ముందుకు సాగాలని సూచించారు. అభివృద్ధి మరియు వారసత్వం రెండూ కలిసినప్పుడే సమగ్ర పురోగతి సాధ్యమవుతుందని వివరించారు. నాలందా విశ్వవిద్యాలయం ఈ రెండు అంశాలను సమన్వయం చేస్తూ విద్యార్థులకు సమగ్ర దిశానిర్దేశం అందిస్తోందని పేర్కొన్నారు.

పట్టాభిషేక వేడుకలో పాల్గొన్న విద్యార్థులు తమ విద్యా ప్రయాణం విజయవంతంగా పూర్తిచేసుకున్న ఆనందాన్ని వ్యక్తం చేశారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు ఒకే లక్ష్యంతో కలిసి విద్యను అభ్యసించడం ద్వారా అంతర్జాతీయ స్నేహబంధాలు మరింత బలపడుతున్నాయని వారు తెలిపారు. ఈ అనుభవం తమ భవిష్యత్‌కు దిశానిర్దేశంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నాలందా విశ్వవిద్యాలయం తిరిగి ప్రపంచ విద్యా పటంలో ప్రముఖ స్థానాన్ని సంపాదించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. భారతదేశపు గొప్ప విద్యా వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తూ, కొత్త తరానికి జ్ఞానంతో పాటు విలువలను అందించడంలో నాలందా మళ్లీ తన ప్రత్యేకతను చాటుకుంటోందని అభిప్రాయపడుతున్నారు.

## కేరళ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన బీజేపీ

తిరువనంతపురం, మన గళం : కేరళ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా పలు సంక్షేమ పథకాలను ప్రకటిస్తూ ప్రజలను ఆకర్షించేలా పార్టీ హామీలు ఇచ్చింది. పేద కుటుంబాలకు సంవత్సరానికి రెండు ఉచిత ఎల్పీజీ సిలిండర్లు అందిస్తామని ప్రకటించారు. ఓనం పండుగ సందర్భంగా ఒకటి, క్రిస్మస్ పండుగ సమయంలో మరో సిలిండర్ అందజేస్తామని తెలిపారు. ఈ పథకం ద్వారా పేద కుటుంబాలకు ఉపశమనం కలిగిస్తామని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి నెలకు 20,000 లీటర్ల వరకు ఉచితంగా తాగునీరు అందిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. ఈ చర్యతో ప్రజలకు నీటి సమస్యలు తగ్గుతాయని పార్టీ నాయకత్వం అభిప్రాయపడుతోంది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల మహిళలకు 'భక్ష్య ఆరోగ్య సురక్ష కార్డు' ద్వారా నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. మహిళల ఆర్థిక భద్రతను పెంపొందించే లక్ష్యంతో ఈ పథకం ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. వితంతువులు, పేద మహిళలు, 70 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు నెలకు రూ.3,000 పెన్షన్ అందిస్తామని హామీ ఇచ్చారు. వృద్ధుల సంక్షేమం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేనిఫెస్టో విడుదల కార్యక్రమం తిరువనంతపురంలో జరిగింది. కేరళ ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ఈ హామీలను అమలు చేస్తామని బీజేపీ నాయకత్వం స్పష్టం చేసింది.

## కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు

వావ్–థరాడ్‌లో రూ.19,800 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ నేతలు రాజకీయ రాబందుల్లా తయారయ్యారని మండిపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన, భౌగోళిక రాజకీయ సవాళ్లు ఉన్నప్పటికీ భారత్ స్థిరంగా నిలిచిందని మోదీ పేర్కొన్నారు. విదేశాంగ విధానం, ప్రజల ఐక్యత వల్ల దేశం ఈ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొంటోందని చెప్పారు. ఇతర దేశాల్లో ఇంధన ధరలు 10 నుంచి 25 శాతం పెరిగినా, భారత్‌లో ప్రజలపై భారాన్ని తగ్గించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ వాస్తవాలను కాంగ్రెస్ గుర్తించకపోగా దేశంలో వదంతులు వ్యాపింపజేస్తోందని మోదీ ఆరోపించారు. దేశానికి ఐక్యత అవసరమైన సమయంలో కాంగ్రెస్ రాజకీయ లాభాల కోసం భయాందోళనలు సృష్టిస్తోందని విమర్శించారు. ప్రజలను క్యూలలో నిలబెట్టి లాభం పొందాలనే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. డీసా ఎయిర్‌బేస్ ప్రారంభంపై కూడా ప్రధాని స్పందించారు. అంతర్జాతీయ సరిహద్దుకు సమీపంలో ఉన్న ఈ ఎయిర్‌బేస్ దేశ భద్రతకు కీలకమని పేర్కొన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభమైన ఈ ప్రాజెక్టు, అప్పటి కేంద్ర ప్రభుత్వం కారణంగా ఆలస్యమైందని విమర్శించారు. ఎప్రస్తుతం ఈ ప్రాజెక్టును పూర్తి చేయడం దేశ రక్షణ సామర్థ్యాన్ని పెంచుతుందని మోదీ తెలిపారు. గతంలో ఫైళ్లను నిలిపివేసి ప్రాజెక్టును అడ్డుకున్నారని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో ప్రపంచ దేశాలు భారత్‌ను ప్రశంసిస్తుండగా, కాంగ్రెస్ మాత్రం దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా మాట్లాడుతోందని మోదీ ఆరోపించారు. దేశ ప్రయోజనాలకన్నా రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించాలంటే ప్రజల ఐక్యత అవసరమని ప్రధాని పిలుపునిచ్చారు. అభివృద్ధి, భద్రత, ఐక్యత లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు.

## సరదా వెనుక పొంచి ఉన్న సైబర్ ముప్పు




సాఫ్ట్‌వేర్ డౌన్‌లోడ్ అయ్యే ప్రమాదం ఉంది. దీనివల్ల మీ బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు మరియు ఫోటోలు హ్యాకర్ల వశం అవుతాయి. సరదా కోసం చేసే చిన్న పొరపాటు మీ ఆర్థిక భద్రతకే ముప్పుగా పరిణమించవచ్చు.

ఇటీవలి కాలంలో 'డీప్ ఫేక్' టెక్నాలజీని ఉపయోగించి ప్రముఖుల వీడియోలను సృష్టించి తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం ఎక్కువైంది. ఏప్రిల్ ఫూల్స్ డే పేరుతో ఇలాంటి వీడియోలను వైరల్ చేసి ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు. సైబర్ క్రైమ్ విభాగం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లపై నిరంతర నిఘా ఉంచింది. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా భయాందోళనలు కలిగించే వార్తలను లేదా అశ్లీల ప్రాంక్ వీడియోలను షేర్ చేస్తే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. గ్రూపు అడ్మిన్లు కూడా తమ గ్రూపులలో వచ్చే సమాచారాన్ని ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలని సూచించారు.

ముఖ్యంగా బ్యాంకింగ్ లావాదేవీలకు సంబంధించి వచ్చే ఫేక్ కాల్స్ మరియు ఎస్ఎంఎస్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలి. "మీ అకౌంట్ బ్లాక్ అయింది" లేదా "కేవైసీ అప్‌డేట్ చేయకపోతే సేవలు నిలిచిపోతాయి" వంటి సందేశాలు పంపి, ఆపై ఏప్రిల్ ఫూల్ అని చెప్పే అవకాశం ఉంది. ఇలాంటి సమయంలో పొరపాటున కూడా మీ ఓటీపీ లేదా పిన్ నంబర్లను ఎవరికీ చెప్పకూడదు. బ్యాంకులు ఎప్పుడూ ఫోన్ లో వ్యక్తిగత వివరాలు అడగవనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. సైబర్ భద్రతపై అవగాహన పెంచుకోవడం ద్వారానే ఇలాంటి ఆధునిక కాలపు మోసాల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు.

ఏప్రిల్ ఫూల్స్ డేని ఆరోగ్యకరమైన హాస్యంతో జరుపుకోవాలని, డిజిటల్ ప్రపంచంలో అప్రమత్తత వీడకూడదని నిపుణులు కోరుతున్నారు. తెలియని వ్యక్తుల నుండి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దు, అనుమానాస్పద యాప్‌లను ఇన్‌స్టాల్ చేయవద్దు. ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైతే వెంటనే '1930' హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలి లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి. మీ స్నేహితులకు, కుటుంబ సభ్యులకు కూడా ఈ భద్రతా సూచనలను తెలియజేయండి. సురక్షితమైన ఇంటర్నెట్ వాడకమే సైబర్ నేరగాళ్లకు మనం ఇచ్చే గట్టి సమాధానం.

## పంచాయతీరాజ్ శాఖకు జాతీయ అవార్డులు.. సీఎం అభినందనలు

పేర్కొన్నారు. పల్లెల్లో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ఈ అవార్డులు ప్రభుత్వ సుపరిపాలనకు ప్రతీకగా నిలుస్తున్నాయని అభిప్రాయపడ్డారు.

సుపరిపాలన, పేదరిక నిర్మూలన, జీవనోపాధి, మౌలిక సదుపాయాలు, ఉత్తమ మండలం, మహిళా స్నేహపూర్వక పంచాయతీ వంటి ఐదు విభాగాల్లో రాష్ట్రానికి అవార్డులు రావడం విశేషమని పేర్కొన్నారు. 21 నెలల పాలనలో సాధించిన విజయాలకు ఇది అద్దం పడుతోందని తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖను అత్యుత్తమ విధానాలు, సంస్కరణలతో ముందుకు తీసుకెళ్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు సీఎం ప్రత్యేక అభినందనలు తెలిపారు. శాఖ అధికారుల కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అన్నారు.

గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం స్పష్టం చేశారు. పల్లెల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు ద్వారా గ్రామీణాభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని సీఎం ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని పునరుద్ఘాటించారు.

## గాయపడిన పోలీసులను పరామర్శించిన మంత్రి




వద్ద జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పోలీసు సిబ్బందిని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు. మంగళగిరిలోని ఎన్ఆర్ఐ ఆస్పత్రికి వెళ్లి గాయపడిన ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడిన మంత్రి, బాధితులకు అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని డాక్టర్లకు సూచించారు. అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. గాయపడిన పోలీసు సిబ్బందికి ధైర్యం చెప్పిన మంత్రి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ప్రమాదంలో గాయపడిన సిబ్బందికి అవసరమైన ఆర్థిక సహాయం, వైద్య సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. చికిత్సలో ఎలాంటి లోపం ఉండకుండా ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు ప్రజల భద్రత కోసం నిరంతరం సేవలు అందిస్తున్నారని, వారి సేవలు అమూల్యమని మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం వారి పక్కనే నిలుస్తుందని స్పష్టం చేశారు. గాయపడిన పోలీసు సిబ్బంది త్వరగా కోలుకుని విధుల్లో చేరాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆకాంక్షించారు. ప్రభుత్వం వారి సంక్షేమం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## 27 బైకులు స్వాధీనం.. ముద్దాయి అరెస్ట్



వాహన చోరీలపై దర్యాప్తు చేపట్టి కేసును విజయవంతంగా ఛేదించారు. ఈ ఆపరేషన్ ద్వారా చోరీకి గురైన వాహనాలను తిరిగి రికవరీ చేయడం సాధ్యమైంది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు కేసును ఛేదించిన పోలీసు అధికారులను, సిబ్బందిని అభినందించారు. నేరాల నియంత్రణలో వారు చూపిన అప్రమత్తత, కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా ముద్దాయిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. అతని నుంచి కీలక సమాచారం సేకరించి మరిన్ని కేసులపై కూడా విచారణ కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. చోరీకి గురైన వాహనాలను యజమానులకు తిరిగి అందజేయనున్నట్లు తెలిపారు.

జిల్లాలో వాహన చోరీలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ పేర్కొన్నారు. సీసీ కెమెరాల సహాయంతో నేరస్థులను గుర్తించి కట్టడి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు కూడా తమ వాహనాల భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీసు శాఖ నేరాల నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తోందని స్పష్టం చేశారు. ప్రజల భద్రత కోసం ఎప్పటికప్పుడు నిఘా పెంచుతూ పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఘటనతో పోలీసులు నేరాలపై కఠినంగా వ్యవహరిస్తున్నారనే సందేశం వెళ్లిందని అధికారులు అభిప్రాయపడ్డారు. ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడమే తమ లక్ష్యమని పోలీసులు తెలిపారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ

మనగళం శ్రీశైలం : చైత్రమాసంలో పౌర్ణమి తరువాత శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 7న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది. అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు ( కొబ్బరికాయలు,గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితీ. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం.కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం అనగా ఈ రోజున (31.03.2026) అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.







# నందీశ్వర స్వామికి విశేష పూజ



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (31.03.2026) ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్ని ప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహా గణపతి పూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరదస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేష పుష్పార్చనలను చేస్తారు.అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.



# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

మన గళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (31.03.2026) ఉదయం ఆలయ ప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.



# ఏప్రియల్ 1 అక్కమహాదేవి జయంతి





మనగళం శ్రీశైలం : శ్రీశైల మల్లికార్జునస్వామివారి పరమ భక్తులలో ఒకరైన అక్కమహాదేవి వారి జయంత్యోత్సవం చైత్రపౌర్ణమి సందర్భంగా రేపు (01.04.2026) ఉదయం గం.9.00 నుండి సంప్రదాయబద్ధంగా నిర్వహించ బడుతుంది. ఈ జయంత్యోత్సవము నందు ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవివారికి అభిషేకం, విశేషార్చనలు జరిపించబడుతాయి. కాగా 12వ శతాబ్దంలో కన్నడ ప్రాంతాన శివశరణులుగా ప్రసిద్ధి పొందిన మహాభక్తులలో అక్కమహాదేవి ఒకరు. వీరవిరాగిణిగా పేరొందిన అక్కమహాదేవి శ్రీశైలమల్లికార్జునస్వామివారిని తమ జీవిత భాగస్వామిగా భావించి తరించింది.శ్రీశైల మల్లికార్జునుడిపై ఎన్నో వచనాలను చెప్పిన అక్కమహాదేవి సంస్కృత,కన్నడ భాషలలో ఎంతో ప్రవీణురాలని చెప్పబడుతోంది. కన్నడ వచన సారస్వతంలో ఈమెను విశిష్ట వచనా రచయిత్రిగా సాహితీవేత్తలు పేర్కొంటారు. ఇప్పటికీ అక్కమహాదేవి వచనాలు శివశరణాలనే పేరుతో ఎంతో ప్రచారంలో ఉన్నాయి. ఈ వచనాలలో మధుర భక్తే కాకుండా జ్ఞాన, వైరాగ్యాలకు సంబంధించిన ఎన్నో అంశాలు కనిపిస్తాయి.శ్రీశైల మల్లికార్జునునిలో ఐక్యం కావాలనే చిరకాల వాంఛ గల అక్కమహాదేవి తన జీవితపు చివరి రోజులను శ్రీశైలంలోనే గడిపింది. ప్రస్తుతం అక్కమహాదేవి గుహలుగా పిలువబడుతున్న ఇక్కడి గుహలలో కొంత కాలం తపస్సు చేసిన ఈ సాధకురాలు ఇక్కడి కదళీవనంలో మరికొంత కాలం తపస్సు చేసి, ఈ కదళీవనంలోనే సిద్ధి పొందిందని చెప్పబడుతోంది. అక్కమహాదేవిజయంతిని పురస్కరించుకుని రేపు(01.04.2026) సాయంకాలం నిత్యకళారాధన వేదికపై అక్కమహాదేవి జీవిత విశేషాలపై ప్రవచన కార్యక్రమము ఏర్పాటు చేయబడింది.

# బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం






మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (31.03.2026) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం,బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

## అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం



మనగళం శ్రీశైలం : శ్రీ టి. అచ్యుత రామరావు, పశ్చిమగోదావరి వారు ఈ రోజు (31.03.2026) అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం రూ. 1,00,000/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. అయ్యన్నకు అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల పరిశీలన




మన గళం బనగానపల్లె : బనగానపల్లె మండలంలోని 10వ తరగతి పరీక్షా కేంద్రాలను వీ. అనురాధ ాాణ డిస్ట్రిక్ట్ అబ్జర్వర్ గారు బనగానపల్లె మండలంలోని 6 పదవ తరగతి పరీక్షా కేంద్రాలను విజిట్ చేయడం జరిగినది.. ఈ క్రమంలో సెంటర్ చీఫ్ సూపర్వైజర్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు పరీక్షల నిర్వహణపై తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది.. మిగిలిన రెండు ఏప్రిల్ ఒకటి రెండో తేదీలలో జరిగే పరీక్షలు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించాలని వారు తెలియజేయడం జరిగినది.. ఈ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారులు స్వరూప (వీజూ-1) శ్రీనివాసులు వీజూ-2 వారి వెంట ఉండి ఆరు పరీక్షా కేంద్రాలను విజిట్ చేయడం జరిగినది సి ఆర్ పి సుధాకర్ రావు వీరి వెంట ఉన్నారు

## అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం




మనగళం శ్రీశైలం : శ్రీ కె.ఎన్.వి.ఎస్.వి. ప్రసాద్, తెనాలి వారు ఈ రోజు (31.03.2026) అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం రూ. 1,00,116/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు పర్యవేక్షకులు కె. శివప్రసాద్‌కు అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియన్ కార్యక్రమం




మనగళం : భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా. బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాలు మేరకు మరియు కర్నూలు జిల్లా బీజేపీ అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ గారి సూచనల మేరకు బి పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియన్ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. కావున ఈ కార్యక్రమానికి మండల పదాదికారులు, వివిధ మోర్చా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, క్రియాశీల సభ్యులు, భూత్ అధ్యక్షులు రాష్ట్ర నాయకులు, జిల్లా పదాదికారులు,వివిధ మోర్చాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు తప్పకుండా పాల్గొనాలని కోరుచున్నాము.

స్థలం: బ్రహ్మం గారి గుడి, సి. బెళగల్ గ్రామం.
తేది : 01-04-2026
ఇట్లు
గుజ్జుల పూర్ణ ప్రకాష్ నాయుడు
సి. బెళగల్ మండల దీఫూ అధ్యక్షులు

## అంగన్వాడి భవనాన్ని ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే కోట్ల





మన గళండోన్ : మండలంలోని నక్కవాగులపల్లి గ్రామంలో నిర్మితమైన నూతన అంగన్వాడీ కేంద్ర భవనాన్ని ఈరోజు శాసనసభ్యులుకోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. గ్రామంలోని చిన్నారులకు మెరుగైన పోషకాహారం, ఆరోగ్య సేవలు, ప్రాథమిక విద్య అందించేందుకు అంగన్వాడీ కేంద్రం ఎంతో ఉపయుక్తమవుతుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. అభివృద్ధి అంటే కేవలం నిర్మాణాలు కాదని, పిల్లల భవిష్యత్తుపై పెట్టుబడి పెట్టడం కూడా అభివృద్ధికి ముఖ్య సూచిక అని పేర్కొన్న ఎమ్మెల్యే , నక్కవాగులపల్లి గ్రామంలోని ప్రతి చిన్నారికి ఉన్నత స్థాయి సేవలు అందేలా అవసరమైన అన్ని సదుపాయాలను అందిస్తాం అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో, అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## అంగన్వాడి కార్యకర్తలకు 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలి సిఐటియు






మన గళం కోడుమూరు: అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ తెలుపు మేరకు కోడుమూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ముందు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం వారు సిఐటియు మండల అధ్యక్షులు జిపి వీరన్న అధ్యక్షతన ధర్నా నిర్వహించారు ఈ ధర్నాకు మండల కార్యదర్శి గపూర్మియా హాజరై మాట్లాడారు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు అంగన్వాడి లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఫిబ్రవరి నెలలో ఐదు రోజులపాటు సమ్మె నిర్వహించారు అలాగే మార్చి రెండవ తేదీ 3 తేదీలలో విజయవాడలో మహాధర్నా నిర్వహించడం జరిగింది గత ప్రభుత్వంలో నలభై రెండు రోజులపాటు సమ్మెలు చేస్తే అప్పుడు ప్రతిపక్షంలో ఉన్నటువంటి ప్రస్తుత ప్రభుత్వం దీక్ష శిబిరాల దగ్గరికి వచ్చి మేము అధికారంలోకి వస్తే తప్పకుండా వేతనాలు పెంచడమే కాదు మీ సమస్యలన్నీ కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిన ఇంతవరకు ఒక్క హామీ నెరవేర్చలేదు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల వల్ల చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించలేక అంగన్వాడీలు చాలా ఇబ్బంది పడుతున్నారు రాష్ట్రప్రభుత్వం జీతాలు పెంచుతామని మాట ఇచ్చారు కానీ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న అంగన్వాడి కార్మికులను అర్ధరాత్రి లాఠీ చార్జీ చేసి బలవంతంగా అరెస్టు చేశారు జీతాలు పెంచకపోవడం ఒకపక్క అయితే ఈ నెల 13వ తేదీన జీవో నెంబర్ 5 పేరుతో హెల్పర్లకు ఐదు సంవత్సరాల సర్వీస్ ఉండాలని 50 శాతం ఉద్యోగాలు ప్రమోషన్ లే కల్పిస్తామని జీవో పాస్ చేశారు ఇది చాలా దారుణం చాలా రోజుల నుండి హెల్పర్లు ప్రమోషన్ కొరకు కళ్ళు కాయలు కాసేలాగా ఎదురుచూస్తున్నారు అలాంటిది ఈ జీవో జారీ చేసి తీరని అన్యాయం చేస్తుంది రాష్ట్ర ప్రభుత్వం ఇలాగే మొండిగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారన్నారు ప్రభుత్వం ఇప్పుడైనా పునరాలోచించి జీవో నెంబర్ ఐదు ను పరిశీలించి పాత పద్ధతి విధానంలోనే ప్రమోషన్లు కల్పించాలని అలాగే 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలి ప్రస్తుతం ఎండలు చాలా తీవ్రంగా ఉన్నాయి రాబోయే మే నెలలో పూర్తి శాతం నెల రోజులపాటు సెలవులు ప్రకటించాలని ప్రస్తుతం ఏప్రిల్ నెలలో మధ్యాహ్నం 12 గంటల వరకే సెంటర్లను నడపాలని వారు డిమాండ్ చేశారు సమస్యలతో కూడిన వినతి పత్రం సీనియర్ ఆఫీసర్ ముర్తుజావలి కు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫాతిమా రజియా భాగ్యమ్మ రేణుకమ్మ నాగమ్మ కోడుమూరు గూడూరు బెలగల్లు కర్నూలు రూరల్ మండలం కార్యకర్తలు పాల్గొన్నారు

## పెద్ద దోర్నాలలో ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

మన గళం : పెద్ద దోర్నాల మండలంలో ఇన్స్పైర్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా సెంటర్ డైరెక్టర్ డి. సుధాకర్ ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. పరీక్షల్లో షేక్ రేహాన్, షేక్ జావీద్, షేక్ అనాస్, షేక్ మహమ్మద్ సాధిక్ బాషా ఉత్తమ ఫలితాలు సాధించి కేంద్రానికి మంచి పేరు తీసుకువచ్చారు. వారి కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆయన తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన 8వ తరగతి పూర్తిచేసిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు నిర్వహించే ఈ పరీక్ష ద్వారా, ఎంపికైన వారికి సంవత్సరానికి రూ.12,000 చొప్పున నాలుగేళ్ల పాటు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సిహెచ్ సురేఖ, లహరి, సివిఆర్, బి. సతీశ్, బి. శ్రీనివాసు, డి. చిన్న మౌలాలి విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు




## ద్రోణాచలం సేవా సమితి ఆధ్వర్యంలో చిన్నారి పునర్విక వైద్య సహాయానికి 1,15,906 అందజేత

మన గళండోన్ కర్నూలు జిల్లా వెల్దుర్తి గ్రామానికి చెందిన చిన్నారి పునర్విక ాహీూ వ్యాధితో బాధపడుతూ చికిత్స కు సుమారు 16 కోట్లు అవసరం అని సహాయం అందించండి అని కోరగా స్పందించిన సేవా సైనికులు బుగ్గలో, స్కూల్ లలో సేవా సమితి వాట్సాప్ గ్రూప్ దాతల సహాయంతో 1,15,906 రూపాయలను డోన్ యస్.ఐ శరత్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా నగదు ను పాప బాబాయ్ గణేష్ చేతికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ద్రోణాచలం సేవా సైనికులు షాదీఖాన రాజా,తాహేర్ బాషా,రమణ మాస్టర్, సుధాకర్, బాబా,దాదా హుసేన్, షబ్బీర్, ఆటో మధు, చిన్న మధు, రమణ లు పాల్గొన్నారు. చిన్నారి పునర్విక వైద్యసహాయానికి సహాయం అందించిన దాత దేవుళ్ళకు పేరు పేరునా సేవా సైనికులు పాదాభివందనాలు తెలిపారు.



బుధవారం
01 - 04 - 2026

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## సామాన్యుడిపై మార్పుల ప్రభావం

మన గళం డెస్క్ : భారతదేశం రేపటి నుండి అంటే ఏప్రిల్ 1, 2026 నుండి కొత్త ఆర్థిక సంవత్సరం 2026-27లోకి అధికారికంగా అడుగుపెడుతోంది. ప్రతి ఏటా ఈ తేదీన కేంద్ర ప్రభుత్వం గత ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలు చట్టబద్ధంగా అమలులోకి వస్తాయి. ఈ మార్పులు కేవలం ప్రభుత్వ లెక్కలకే పరిమితం కాకుండా, సామాన్య ప్రజల జేబులపై, గృహ బడ్జెట్‌లపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. ముఖ్యంగా ఆదాయపు పన్ను చెల్లింపుదారులు, చిన్న వ్యాపారులు మరియు పెట్టుబడిదారులు ఈ రోజు నుండి అమల్లోకి వచ్చే కొత్త నిబంధనలను నిశితంగా గమనించాల్సి ఉంటుంది. దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక కొత్త అధ్యాయం ప్రారంభం కాబోతున్న తరుణంలో, మార్పులకు అనుగుణంగా ఆర్థిక ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం ఎంతో అవసరం. ఈ కొత్త ఆర్థిక సంవత్సరంలో ఆదాయపు పన్ను నిబంధనలలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. గత బడ్జెట్‌లో ప్రకటించిన విధంగా కొత్త పన్ను విధానాన్ని ఎంచుకున్న వారికి మరిన్ని ప్రయోజనాలు చేకూరనున్నాయి. స్టాండర్డ్ డిడక్షన్ పరిమితి పెంపు మరియు పన్ను స్లాబుల పునర్వ్యవస్థీకరణ రేపటి నుండే అమలులోకి వస్తాయి. దీనివల్ల మధ్యతరగతి వేతన జీవులకు కొంత ఉపశమనం లభించే అవకాశం ఉంది. అయితే, పాత పన్ను విధానాన్ని కొనసాగించే వారు మినహాయింపుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. పన్ను ఆదా కోసం చేసే పెట్టుబడులను ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుండే పక్కాగా ప్లాన్ చేసుకుంటే, ఆఖరి నిమిషంలో ఒత్తిడిని తగ్గించుకోవచ్చని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. బ్యాంకింగ్ రంగంలో కూడా రేపటి నుండి కొన్ని ముఖ్యమైన మార్పులు సంభవించనున్నాయి. కనీస నిల్వ నిబంధనలు, చెక్కు బుక్కుల జారీ రుసుములు మరియు డిజిటల్ లావాదేవీలపై సర్వీస్ ఛార్జీలలో బ్యాంకులు మార్పులు చేసే అవకాశం ఉంది. అలాగే, బీమా పాలసీలకు సంబంధించి కేవైసీ నిబంధనలు మరింత కఠినతరం కానున్నాయి. ప్రతి పాలసీదారుడు తమ ఆధార్ మరియు పాన్ కార్డులను ఇన్సూరెన్స్ కంపెనీలతో అనుసంధానించడం తప్పనిసరి కానుంది. దీనివల్ల క్లెయిమ్ సెటిల్మెంట్ ప్రక్రియ వేగవంతం కావడమే కాకుండా, పారదర్శకత కూడా పెరుగుతుంది. ఖాతాదారులు తమ బ్యాంక్ ఖాతాల స్థితిగతులను ఒకసారి సరిచూసుకోవడం మరియు కొత్త చార్జీల గురించి అవగాహన పెంచుకోవడం ఉత్తమం. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ అయిన యూపీఐ లావాదేవీలకు సంబంధించి కూడా కొన్ని అప్‌డేట్స్ ఉన్నాయి. పెద్ద మొత్తంలో జరిగే వ్యాపార లావాదేవీలపై స్వల్పంగా అదనపు ఛార్జీలు పడే అవకాశం ఉందని సమాచారం. అయితే, సాధారణ వినియోగదారులకు చేసే చిన్న చిన్న చెల్లింపులపై ఎటువంటి భారం ఉండదు. మరోవైపు, మ్యూచువల్ ఫండ్స్ మరియు స్టాక్ మార్కెట్ పెట్టుబడులపై వచ్చే లాభాలపై పన్ను గణనలో కొత్త పద్ధతులు అమలులోకి వస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడిదారులు తమ పోర్ట్‌ఫోలియోను ఒకసారి సమీక్షించుకోవడానికి ఇది సరైన సమయం. ప్రభుత్వ పొదుపు పథకాలైన పీపీఎఫ్ మరియు సుకన్య సమృద్ధి యోజన వడ్డీ రేట్లలో కూడా స్వల్ప మార్పులు ఉండే అవకాశం ఉందని ఆర్థిక వర్గాలు భావిస్తున్నాయి.

ఆటోమొబైల్ మరియు ఎలక్ట్రానిక్ రంగాలలో కూడా ధరల మార్పులు రేపటి నుండి కనిపిస్తాయి. ముడి సరుకుల ధరల పెరుగుదల మరియు కొత్త ఉద్గార నియమాల నేపథ్యంలో పలు కార్ల కంపెనీలు తమ వాహనాల ధరలను పెంచుతున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి. అలాగే, విదేశాల నుండి దిగుమతి చేసుకునే ఎలక్ట్రానిక్ వస్తువులపై కస్టమ్స్ డ్యూటీలో మార్పుల వల్ల మొబైల్ ఫోన్లు, లాప్‌టాప్‌ల ధరలలో హెచ్చుతగ్గులు ఉండవచ్చు. మొత్తానికి, 2026-27 ఆర్థిక సంవత్సరం అటు సవాళ్లతో కూడి ఉన్నప్పటికీ, క్రమశిక్షణతో కూడిన ఆర్థిక ప్రణాళిక ఉంటే సామాన్యులు తమ లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆర్థిక సుస్థిరతను, వృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షిద్దాం. వ్యాపారస్తుల విషయానికి వస్తే, జీఎస్టీ నిబంధనల్లో కూడా కొన్ని సరళీకరణలు లేదా మార్పులు రేపటి నుండి అమల్లోకి వస్తాయి. చిన్న మరియు మధ్యతరగతి పరిశ్రమలకు ఊతం ఇచ్చేలా ఇన్వాయిస్ అప్‌లోడింగ్ మరియు రీఫండ్ ప్రక్రియలో వేగం పెరగనుంది. డిజిటల్ రూపంలో వ్యాపార లావాదేవీలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం మరిన్ని ప్రోత్సాహకాలను ప్రకటించింది. దీనివల్ల నల్లధనం అదుపులోకి రావడమే కాకుండా, పారదర్శకమైన ఆర్థిక లావాదేవీలకు మార్గం సుగమం అవుతుంది. ఎగుమతిదారులు తమ వ్యాపారాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడానికి అవసరమైన రుణ సదుపాయాలు కూడా ఈ కొత్త ఆర్థిక సంవత్సరంలో మరింత సులభతరం కానున్నాయి.

మరోవైపు, రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి కూడా కొత్త నిబంధనలు వర్తిస్తాయి. గృహ రుణాలపై వడ్డీ రాయితీలు మరియు కొత్త ప్రాజెక్టుల రిజిస్ట్రేషన్ ఫీజులలో రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. గృహ కొనుగోలుదారులు తమ ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి ఈ కొత్త పథకాలను ఉపయోగించుకోవచ్చు. పర్యావరణ హితమైన 'గ్రీన్ హోమ్స్' నిర్మించే వారికి ప్రత్యేక పన్ను మినహాయింపులు కూడా అందజేయనున్నారు. పట్టణ ప్రాంతాల్లో మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో ఇళ్లను నిర్మించే దిశగా రియల్ ఎస్టేట్ డెవలపర్లు తమ ప్రణాళికలను మార్చుకుంటున్నారు. దీనివల్ల సొంత ఇంటి కల నిజం చేసుకోవాలనుకునే వారికి ఇది ఒక మంచి అవకాశంగా నిలుస్తుంది. విద్య మరియు ఆరోగ్య రంగాలలో కూడా ప్రభుత్వ కేటాయింపులు రేపటి నుండే కార్యరూపం దాల్చనున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన మరియు ఆరోగ్యశ్రీ వంటి పథకాల కింద చికిత్స పరిమితి పెంపు వంటి నిర్ణయాలు ప్రజలకు చేరువవుతాయి. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల విద్యారుణాలపై వడ్డీ సర్దుబాటు మరియు విదేశీ మారక ద్రవ్య నిబంధనలు కూడా కొంత మేర మారవచ్చు. సామాజిక భద్రతా పథకాల కింద వృద్ధాప్య పింఛన్లు మరియు వితంతు పింఛన్ల పంపిణీలో నూతన విధానాలను ప్రవేశపెట్టడం ద్వారా లబ్ధిదారులకు నేరుగా నగదు బదిలీ సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు గొప్ప చేదోడుగా మారుతుంది. టెక్నాలజీ రంగంలో కృత్రిమ మేధ మరియు 5+ సేవల విస్తరణకు ఈ కొత్త ఆర్థిక సంవత్సరంలో అధిక ప్రాధాన్యత లభించనుంది. స్టార్టప్ కంపెనీలకు పన్ను సెలవు కాలాన్ని పొడిగించడం వల్ల యువ పారిశ్రామికవేత్తలు కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టనున్నారు. డిజిటల్ ఇండియా మిషన్ కింద మారుమూల గ్రామాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే పనులు వేగవంతం కానున్నాయి. ఇ-కామర్స్ రంగంలో వినియోగదారుల హక్కులను కాపాడేందుకు కొత్త నిబంధనలు కూడా అమలులోకి రానున్నాయి.

# బంగారం ధరలు జంప్



హైదరాబాద్, మన గళం : అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు ఒక్కసారిగా భారీగా పెరగడంతో దేశీయ మార్కెట్లలో కూడా అదే ప్రభావం కనిపిస్తోంది. ఇటీవల యుద్ధ పరిణామాల కారణంగా కొంతకాలం తగ్గిన పసిడి ధరలు ఇప్పుడు మళ్లీ పుంజుకోవడంతో కొనుగోలుదారులకు షాక్ తగిలింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 4,450 డాలర్ల నుంచి 4,600 డాలర్ల స్థాయిని దాటింది. అంటే ఒక్కరోజులోనే సుమారు 150 డాలర్లకు పైగా పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఇదే సమయంలో వెండి ధర కూడా పెరుగుదల దిశగా సాగుతోంది. స్పాట్ సిల్వర్ ధర 68 డాలర్ల నుంచి 73 డాలర్ల స్థాయికి చేరుకుంది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల కారణంగా మదుపరులు మళ్లీ బంగారం వైపు మొగ్గు చూపుతున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. దేశీయంగా హైదరాబాద్ మార్కెట్లో కూడా బంగారం ధరలు పెరిగాయి. మార్చి 31 ఉదయం సమయానికి 22 క్యారెట్ల బంగారం ధర తులానికి రూ.150 పెరిగి రూ.1,35,900 వద్ద నమోదైంది. అలాగే 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.170 పెరిగి రూ.1,48,260 వద్ద ట్రేడవుతోంది. గత కొన్ని రోజులుగా కూడా బంగారం ధరలు వరుసగా పెరుగుతున్నాయి. మార్చి 27న రూ.950, మార్చి 28న రూ.2,300 మేర పెరుగుదల నమోదైన విషయం తెలిసిదే. వెండి ధర కూడా అదే దిశగా కదులుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.5,000 పెరిగి రూ.2.55 లక్షల వద్ద ఉంది. దీంతో బంగారం, వెండి రెండింటి ధరలు ఒకేసారి పెరగడం మార్కెట్‌లో చర్చనీయాంశంగా మారింది. బంగారం ధరలు పెరగడానికి ప్రధాన కారణాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న యుద్ధ ఉద్రిక్తతలు, క్రూడాయిల్ ధరల్లో మార్పులు, అలాగే పెట్టుబడిదారుల డిమాండ్ పెరగడం అని నిపుణులు చెబుతున్నారు. అనిశ్చిత పరిస్థితుల్లో బంగారాన్ని సురక్షిత పెట్టుబడిగా భావించే మదుపరులు ఎక్కువగా కొనుగోలు చేయడం వల్ల ధరలు పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు.

# యూనిలివర్‌లో నియామకాల నిలిపివేత




లండన్,మన గళం : ప్రపంచ ప్రఖ్యాత ఎఫ్ఎంసీజీ దిగ్గజం యూనిలివర్ తన సంస్థలో కొత్త నియామకాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ ప్రభావంతో ఏర్పడిన ఆర్థిక అనిశ్చితి కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వర్గాలు వెల్లడించాయి. పశ్చిమాసియా ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ప్రపంచవ్యాప్తంగా సరఫరా వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నాయి. ముడిసరుకుల ధరలు పెరగడం, రవాణా వ్యయాలు అధికమవడం వంటి పరిణామాలు కంపెనీలపై భారం పెంచుతున్నాయి. ఈ నేపథ్యంలో వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా యూనిలివర్ నియామకాలను నిలిపివేయాలని నిర్ణయించింది. సంస్థ అంతర్గత సమాచారం ప్రకారం, ఈ నియామకాల నిలిపివేత తక్షణమే అమల్లోకి వచ్చి కనీసం మూడు నెలల పాటు కొనసాగనుంది. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా కొత్తగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారికి ఇది ప్రతికూల పరిణామంగా మారనుంది. ప్రపంచవ్యాప్తంగా పలు రంగాలు ఇప్పటికే ఈ యుద్ధ ప్రభావాన్ని ఎదుర్కొంటున్నాయి. చమురు, వాయు సరఫరాలో అంతరాయం కలగడం వల్ల ఇంధన ధరలు పెరుగుతున్నాయి. దాని ప్రభావం ఇతర పరిశ్రమలపై కూడా పడుతోంది. ముఖ్యంగా రసాయనాలు, ప్లాస్టిక్ రంగాల్లో ఉత్పత్తి మందగిస్తోంది. యూనిలివర్ వ్యక్తిగత సంరక్షణ విభాగాధిపతి ఫాబియన్ గార్సియా సిబ్బందికి పంపిన సందేశంలో, ప్రస్తుత స్థూల ఆర్థిక పరిస్థితులు మరియు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు రాబోయే నెలల్లో సవాళ్లు సృష్టించనున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంస్థ తాత్కాలికంగా నియామకాలను నిలిపివేసి పరిస్థితులను సమీక్షించనుంది. మొత్తంగా, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ పరిస్థితులు పెద్ద కంపెనీల నిర్ణయాలపై కూడా ప్రభావం చూపుతున్నాయి. పరిస్థితులు మెరుగుపడే వరకు ఇలాంటి చర్యలు కొనసాగే అవకాశముందని నిపుణులు భావిస్తున్నారు.

# భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆవిర్భావ దినోత్సవం

- భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక
- భారత కేంద్ర బ్యాంకు స్థాపన మరియు చారిత్రక నేపథ్యం
- దేశ ఆర్థిక పురోగతిలో ఆర్బీఐ కీలక పాత్ర
- డిజిటల్ యుగంలో బ్యాంకింగ్ నియంత్రణ మరియు సవాళ్లు




మన గళం డెస్క్ : భారతదేశ ఆర్థిక వ్యవస్థకు దిక్సూచిగా, బ్యాంకులన్నింటికీ బ్యాంక్ గా వ్యవహరించే భారతీయ రిజర్వ్ బ్యాంక్ రేపు, ఏప్రిల్ 1వ తేదీన తన స్థాపన దినోత్సవాన్ని జరుపుకోనుంది. 1935 ఏప్రిల్ 1న కోల్‌కతా ప్రధాన కార్యాలయంగా ఆర్బీఐ తన కార్యకలాపాలను ప్రారంభించింది. హిల్టన్ యంగ్ కమిషన్ సిఫార్సుల మేరకు, 1934 భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టం ప్రకారం ఈ సంస్థ ఉనికిలోకి వచ్చింది. ప్రారంభంలో ప్రైవేట్ వాటాదారుల బ్యాంకుగా ఉన్నప్పటికీ, స్వాతంత్ర్యానంతరం 1949లో ఇది జాతీయం చేయబడింది. అప్పటి నుండి దేశ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడటంలో, ద్రవ్య విధానాన్ని రూపొందించడంలో ఆర్బీఐ అత్యున్నత సంస్థగా తన బాధ్యతలను నిర్వర్తిస్తోంది.

ఆర్బీఐ ప్రధాన విధుల్లో కరెన్సీ నోట్ల జారీ అత్యంత కీలకమైనది. దేశంలో రూపాయి విలువను స్థిరీకరించడం, ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడం వంటి పనులను ఇది నిరంతరం పర్యవేక్షిస్తుంది. రెపో రేటు, రివర్స్ రెపో రేటు వంటి సాధనాల ద్వారా మార్కెట్లో నగదు లభ్యతను నియంత్రిస్తూ, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలకుండా రక్షణ కవచంలా నిలుస్తుంది. కేవలం నోట్లను ముద్రించడమే కాకుండా, విదేశీ మారక ద్రవ్య నిల్వలను మేనేజ్ చేయడం కూడా ఆర్బీఐ బాధ్యత. అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి పతనాన్ని అడ్డుకోవడానికి సమయానుకూలంగా జోక్యం చేసుకుంటూ దేశ ప్రతిష్టను కాపాడుతోంది. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు బ్యాంకర్ గా ఉంటూ వారి ఆర్థిక అవసరాలను తీరుస్తోంది.

దేశంలోని షెడ్యూల్డ్ బ్యాంకులను నియంత్రించడం మరియు పర్యవేక్షించడం ఆర్బీఐ యొక్క మరొక ముఖ్యమైన విధి. బ్యాంకింగ్ రంగంలో పారదర్శకతను పెంచడానికి, ఖాతాదారుల ప్రయోజనాలను కాపాడటానికి ఆర్బీఐ కఠినమైన నిబంధనలను అమలు చేస్తుంది. ఏదైనా బ్యాంక్ ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు, డిపాజిటర్ల సొమ్ముకు డోకా లేకుండా చూసేందుకు 'లెండర్ ఆఫ్ లాస్ట్ రిసార్ట్' గా వ్యవహరిస్తుంది. బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ వ్యవస్థ ద్వారా సామాన్య ప్రజల ఫిర్యాదులను పరిష్కరిస్తూ, బ్యాంకులపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతోంది. నిరర్ధక ఆస్తుల నియంత్రణకు ఆర్బీఐ తీసుకుంటున్న చర్యలు బ్యాంకింగ్ రంగం బలోపేతం కావడానికి ఎంతో దోహదపడుతున్నాయి.

ప్రస్తుత డిజిటల్ విప్లవ కాలంలో ఆర్బీఐ తన పనితీరును మరింత ఆధునీకరించుకుంది. యూపీఐ, నెఫ్ట్, ఆర్టీజీఎస్ వంటి చెల్లింపు వ్యవస్థలను సురక్షితంగా నిర్వహించడంలో ఆర్బీఐ పాత్ర మరువలేనిది. ఇటీవల ప్రవేశపెట్టిన 'సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ' ద్వారా నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహిస్తూ సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది. సైబర్ నేరాల నుండి ఖాతాదారులను రక్షించడానికి నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీ వంటి వ్యక్తిగత వివరాలను ఎవరికీ షేర్ చేయవద్దని ఆర్బీఐ పదేపదే హెచ్చరిస్తూ డిజిటల్ భద్రతకు పెద్దపీట వేస్తోంది. తొమ్మిది దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానంలో ఆర్బీఐ అనేక ఆర్థిక సంక్షోభాలను తట్టుకుని నిలబడింది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఏర్పడిన సమయంలో కూడా భారత ఆర్థిక వ్యవస్థ చెక్కుచెదరకుండా ఉందంటే అది ఆర్బీఐ తీసుకున్న దూరదృష్టి గల నిర్ణయాల ఫలితమే. దేశ ఆర్థిక సార్వభౌమాధికారాన్ని కాపాడుతూ, సామాన్యుడికి బ్యాంకింగ్ సేవలను చేరువ చేయడంలో ఈ సంస్థ అద్వితీయమైన కృషి చేస్తోంది. భవిష్యత్తులో కూడా మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా బ్యాంకింగ్ రంగాన్ని నడిపిస్తూ, భారతదేశాన్ని ఆర్థికంగా అగ్రగామిగా నిలపడంలో ఆర్బీఐ కీలక పాత్ర పోషిస్తుందని ఆశిద్దాం. ఏప్రిల్ 1వ తేదీన ఆర్బీఐ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం దేశ ఆర్థిక వ్యవస్థకు గర్వకారణం.

# ఉదయం నడకతో ఆరోగ్య జీవనానికి బలమైన పునాది

మన గళం: నేటి బిజీ జీవనశైలిలో శారీరక కదలికలు తగ్గిపోతుండటంతో అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రోజూ ఉదయం నడక చేయడం ఆరోగ్యాన్ని కాపాడుకునే అత్యంత సులభమైన మార్గమని వారు సూచిస్తున్నారు. కనీసం 20 నుంచి 30 నిమిషాలు నడక చేయడం వల్ల గుండె పనితీరు మెరుగుపడి రక్త ప్రసరణ సక్రమంగా జరుగుతుందని చెబుతున్నారు. దీని వల్ల అధిక రక్తపోటు, మధుమేహం వంటి జీవనశైలి వ్యాధులను నియంత్రించవచ్చని తెలిపారు. నడక సమయంలో శరీరానికి తగినంత ఆక్సిజన్ అందడంతో అలసట తగ్గి చురుకుదనం పెరుగుతుందని వివరించారు. మానసిక ఒత్తిడి తగ్గడంలో కూడా ఉదయం నడక కీలక పాత్ర పోషిస్తుందని నిపుణుల అభిప్రాయం. రోజంతా ఉత్సాహంగా పనిచేయడానికి ఇది సహాయపడుతుందని చెబుతున్నారు. ప్రత్యేకించి పట్టణ ప్రాంతాల్లో నివసించే వారు తప్పనిసరిగా ఈ అలవాటు అలవరచుకోవాలని సూచించారు.



ఖరీదైన చికిత్సలకంటే, రోజువారీ నడకే దీర్ఘకాలిక ఆరోగ్యానికి భరోసా ఇస్తుందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు.

# తగినంత నీరు తాగితే ఆరోగ్యం చేతిలోనే



మన గళం: శరీర ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో నీటి పాత్ర అత్యంత కీలకమని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.రోజువారీ జీవితంలో చాలామంది తగినంత నీరు తాగకపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రోజుకు కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీరు తాగడం ద్వారా శరీరంలోని విషపదార్థాలు బయటకు వెళ్లిపోతాయని చెప్పారు.నీటి వినియోగం పెరిగితే జీర్ణక్రియ మెరుగుపడి మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయని వివరించారు.కిడ్నీ, కాలేయం సక్రమంగా పనిచేయడానికి నీరు ఎంతో అవసరమని వైద్యులు సూచిస్తున్నారు.నీరు తక్కువగా తీసుకోవడం వల్ల అలసట, తలనొప్పి, చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు.ప్రత్యేకించి వేసవి కాలంలో నీటి అవసరం మరింత పెరుగుతుందని తెలిపారు.పిల్లలు, వృద్ధులు నీరు తాగడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచనలు చేస్తున్నారు.రోజువారీ అలవాట్లలో నీరు తాగడాన్ని భాగంగా మార్చుకుంటే అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చని నిపుణుల అభిప్రాయం.

# సరైన నిద్ర లేకపోతే ఆరోగ్యం ప్రమాదంలో

మన గళం: ఆధునిక జీవనశైలిలో నిద్రకు ప్రాధాన్యం తగ్గిపోతుండటంతో అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రోజూ సరైన సమయానికి, తగినంత నిద్రపోవడం ఆరోగ్యానికి తప్పనిసరి అని వారు సూచిస్తున్నారు.కనీసం 7 నుంచి 8 గంటల నిద్ర వల్ల శరీరం తిరిగి శక్తిని పొందుతుందని తెలిపారు.నిద్రలేమి వల్ల మధుమేహం, అధిక రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.సరైన నిద్ర లేకపోతే ఏకాగ్రత తగ్గి, పనితీరు మందగిస్తుందని చెప్పారు.మానసిక ఒత్తిడి, చిరాకు, అలసట వంటి సమస్యలకు నిద్రలేమి ప్రధాన కారణమని వివరించారు.పిల్లలు, యువత, ఉద్యోగులు అందరూ నిద్రపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచిస్తున్నారు.మొబైల్ ఫోన్, టెలివిజన్ వినియోగాన్ని నిద్రకు



ముందు తగ్గించుకోవడం మంచిదని తెలిపారు.క్రమబద్ధమైన నిద్ర అలవాటు ఆరోగ్యకరమైన జీవనానికి బలమైన పునాదిగా నిలుస్తుందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు.

# సహజ చర్మ సంరక్షణతో మెరిసే అందం



మన గళం: నేటి కాలంలో కాలుష్యం, ఒత్తిడి, ఆహారపు అలవాట్ల కారణంగా చర్మ సమస్యలు పెరుగుతున్నాయని చర్మ వైద్యులు చెబుతున్నారు.ఖరీదైన క్రీములు కాకుండా సహజ చర్మ సంరక్షణ పద్ధతులు పాటిస్తే మంచి ఫలితాలు వస్తాయని సూచిస్తున్నారు.రోజుకు కనీసం రెండుసార్లు ముఖాన్ని శుభ్రంగా కడగడం వల్ల మురికి, నూనె తొలగిపోతుందని తెలిపారు.తగినంత నీరు తాగడం వల్ల చర్మం లోపలినుంచి తేమను పొందుతుందని చెప్పారు.పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకుంటే చర్మ కాంతి పెరుగుతుందని వివరించారు.ఎండలో బయటికి వెళ్లేటప్పుడు ముఖాన్ని రక్షించుకోవడం అవసరమని హెచ్చరించారు.నిద్రలేమి వల్ల ముఖంపై నల్లటి వలయాలు వస్తాయని వైద్యుల అభిప్రాయం.రోజువారీ అలవాట్లలో చర్మ సంరక్షణను భాగంగా మార్చుకుంటే సహజ అందం నిలుస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# సమతుల ఆహారమే సంపూర్ణ ఆరోగ్యానికి మార్గం

మన గళం: ప్రస్తుత కాలంలో ఆహారపు అలవాట్లు మారిపోవడంతో అనేక జీవనశైలి వ్యాధులు పెరుగుతున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఆరోగ్యంగా ఉండాలంటే రోజువారీ ఆహారంలో సమతుల్యత తప్పనిసరిగా ఉండాలని వారు సూచిస్తున్నారు.ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు ఆహారంలో భాగంగా ఉండటం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయని తెలిపారు.అధిక కొవ్వు, చక్కెర, ఉప్పు కలిగిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఊబకాయం, మధుమేహం వంటి సమస్యలు వస్తాయని హెచ్చరించారు.సమతుల ఆహారం జీర్ణక్రియను మెరుగుపరచి శరీర బలాన్ని పెంచుతుందని వివరించారు.పిల్లల ఎదుగుదలకూ, వృద్ధుల ఆరోగ్యానికీ సరైన ఆహారం కీలకమని నిపుణుల అభిప్రాయం.ఫాస్ట్ ఫుడ్‌కు బదులుగా ఇంటి ఆహారాన్ని ప్రాధాన్యం ఇవ్వాలని సూచిస్తున్నారు.సమయానికి భోజనం చేయడం కూడా ఆరోగ్యానికి ముఖ్యమని తెలిపారు.ఆహారంలో



నియమాలు పాటిస్తే మందులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు.

# జుట్టు సంరక్షణలో నిర్లక్ష్యం వద్దు

మన గళం: జుట్టు ఆరోగ్యం మొత్తం శరీర ఆరోగ్యంతో ముడిపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.అనవసర రసాయనాలు కలిగిన ఉత్పత్తులు వాడటం వల్ల జుట్టు రాలిపోవడం పెరుగుతోందని హెచ్చరిస్తున్నారు.వారానికి కనీసం రెండు సార్లు తలస్నానం చేయడం జుట్టు శుభ్రంగా ఉంచుతుందని తెలిపారు.సహజ నూనెలతో తల మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడి జుట్టు బలంగా పెరుగుతుందని చెప్పారు.ఒత్తిడి, నిద్రలేమి కూడా జుట్టు సమస్యలకు కారణమవుతాయని వివరించారు.పోషకాహారం తీసుకుంటే జుట్టు కాంతివంతంగా మారుతుందని నిపుణుల అభిప్రాయం.వేడి పరికరాల వాడకం తగ్గించుకోవాలని సూచిస్తున్నారు.సరైన సంరక్షణతో జుట్టు రాలే సమస్యను చాలా వరకు నియంత్రించవచ్చని చెబుతున్నారు.



బుధవారం
01 - 04 - 2026

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక



# గ్లామర్‌తో దివ్య భారతి సందడి

హైదరాబాద్, మన గళం, సినిమా : ఒకే ఒక్క సినిమాతో ఓవర్‌నైట్‌లో గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్లలో దివ్య భారతి ఒకరు. తన అందం, అభినయంతో తక్కువ సమయంలోనే కుర్రకారులో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఈ యువ నటి, సోషల్ మీడియాలో మాత్రం ఎప్పటికప్పుడు ట్రెండ్ అవుతూ ఉంటుంది.

తమిళ చిత్రం బ్యాచిలర్ ద్వారా సినీ రంగంలోకి అడుగుపెట్టిన దివ్య భారతి, ఆ చిత్రంలో బోల్డ్ పాత్రలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా రొమాంటిక్ సన్నివేశాల్లో ఆమె నటన ప్రేక్షకులను ఆకట్టుకుంది. దీంతో తొలి సినిమాతోనే భారీ క్రేజ్‌ను సొంతం చేసుకుంది.

అయితే ఆ తర్వాత వరుస అవకాశాలు వస్తాయని భావించినప్పటికీ, ఆమె కెరీర్ ఆశించినంత వేగంగా ముందుకు సాగలేదు. కొంత గ్యాప్ తర్వాత జీవీ ప్రకాశ్ సరసన 'కింగ్‌స్టన్' అనే సినిమాలో నటించినప్పటికీ, ఆ చిత్రం పెద్దగా విజయం సాధించలేదు. ప్రస్తుతం తెలుగులో కూడా అవకాశాలు అందిపుచ్చుకుంటూ ముందుకు సాగుతోంది.ప్రస్తుతం సుడిగాలి సుధీర్ హీరోగా తెరకెక్కుతున్న 'గోట్' చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్ చాలా కాలంగా కొనసాగుతుండగా, త్వరలోనే విడుదలవుతుందనే సమాచారం ఉంది. ఈ ప్రాజెక్ట్‌తో తెలుగులో మంచి బ్రేక్ దక్కుతుందనే ఆశలు ఆమెపై ఉన్నాయి.

ఇదిలా ఉంటే సోషల్ మీడియాలో దివ్య భారతి గ్లామర్ ఫొటోలు తరచూ వైరల్ అవుతున్నాయి. తన స్టైలిష్ లుక్స్, ఆకట్టుకునే ఫోటోషూట్లతో అభిమానులను అలరిస్తూ వస్తోంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు నెటిజన్లను ఆకట్టుకోవడంతో పాటు, కుర్రకారులో పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తున్నాయి.మొత్తంగా చూస్తే, సినిమాల్లో సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న దివ్య భారతి, సోషల్ మీడియాలో మాత్రం తన క్రేజ్‌ను కొనసాగిస్తూ ముందుకు సాగుతోంది. రాబోయే సినిమాలతో ఆమె కెరీర్ మళ్లీ ఊపందుకుంటుందా అన్నది చూడాలి.

# ఓటీటీలోకి 'తాయ్ కిళవి'




హైదరాబాద్, మన గళం, సినిమా : తమిళ సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటించిన 'తాయ్ కిళవి' చిత్రం థియేటర్లలో సంచలన విజయం సాధించిన తర్వాత ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. కేవలం రూ.9 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.75 కోట్లకు పైగా వసూళ్లు సాధించి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 10 నుంచి ప్రముఖ ఓటీటీ వేదికలు జియో హాట్‌స్టార్ మరియు సింప్లీ సౌత్ లో ఒకేసారి స్ట్రీమింగ్ చేయనున్నారు. తమిళంతో పాటు తెలుగు భాషలో కూడా ఈ చిత్రం అందుబాటులోకి రానుంది. ఈ సినిమాకు దర్శకుడు శివకుమార్ మురుగేశన్. ప్రముఖ నటుడు శివకార్తికేయన్ తన నిర్మాణ సంస్థపై ఈ చిత్రాన్ని నిర్మించారు. కథ విషయానికి వస్తే.. పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ సినిమాలో పవునుత్తాయి అనే వృద్ధురాలి పాత్రలో రాధిక అద్భుతంగా నటించారు. గ్రామంలో కఠినంగా వడ్డీ వ్యాపారం చేసే ఆమె, అనుకోని పరిస్థితుల్లో పక్షవాతానికి గురై మంచాన పడుతుంది. ఆమె వద్ద భారీగా బంగారం ఉందన్న సమాచారం బయటకు రావడంతో, ఆమె ముగ్గురు కొడుకులు దాన్ని దక్కించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఈ క్రమంలో జరిగే సంఘటనలు కామెడీ, భావోద్వేగాలతో కథను ఆసక్తికరంగా మలుస్తాయి. 63 ఏళ్ల వయసులో కూడా రాధికా శరత్‌కుమార్ దాదాపు ఐదు గంటల పాటు ప్రోస్థటిక్ మేకప్‌తో నటించి తన ప్రతిభను మరోసారి నిరూపించారు. థియేటర్లలో ఘన విజయం సాధించిన ఈ చిత్రం ఓటీటీలో కూడా మంచి ఆదరణ పొందే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# వేగంగా 'వారణాసి' షూటింగ్

హైదరాబాద్, మన గళం, సినిమా : సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. పాన్ వరల్డ్ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాపై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. చిత్రీకరణ ప్రారంభమైనప్పటి నుంచి ఎలాంటి విరామం లేకుండా రాజమౌళి బృందం పనులను ముందుకు తీసుకెళ్తోంది. ముందుగా నిర్ణయించిన సమయానికే సినిమాను విడుదల చేయాలన్న లక్ష్యంతో పక్కా ప్రణాళికతో షూటింగ్ నిర్వహిస్తున్నారు. పరిశ్రమ వర్గాల సమాచారం ప్రకారం, మహేష్ బాబు తన పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను ఈ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ నాటికి పూర్తి చేసే అవకాశముంది. సాధారణంగా రాజమౌళి సినిమాలు పూర్తవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది. కానీ ఈ చిత్రానికి మాత్రం ఆయన భిన్నమైన వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఒకవైపు మహేష్ బాబుపై కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తుండగా, మరోవైపు ఇతర పాత్రల చిత్రీకరణను సమాంతరంగా పూర్తి చేస్తున్నారు. రాజమౌళి ముఖ్య సన్నివేశాలపై దృష్టి పెట్టగా, యూనిట్ మిగతా భాగాలను సమన్వయంతో పూర్తి చేస్తోంది. హీరో భాగం పూర్తయిన వెంటనే సినిమా ప్రధాన చిత్రీకరణ దాదాపు ముగిసినట్లే అవుతుందని తెలుస్తోంది. ఆ తర్వాత సాంకేతిక పనులపై పూర్తి స్థాయిలో దృష్టి సారించనున్నారు. ఈ క్రమంలో సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి నేపథ్య సంగీతంపై పని ప్రారంభించనున్నట్లు సమాచారం. రాజమౌళి ప్రతి చిత్రంలో విజువల్ ఎఫెక్ట్స్‌కు, సాంకేతిక నాణ్యతకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. 'వారణాసి'లో కూడా అదే విధంగా అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో సినిమా రూపొందుతోంది. షూటింగ్ కొనసాగుతూనే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా సమాంతరంగా పూర్తి చేసేలా బృందం ప్రణాళిక రూపొందించింది.ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయాలని నిర్మాతలు లక్ష్యంగా పెట్టుకున్నారు. సుమారు 120 దేశాల్లో ఒకేసారి విడుదల చేయాలని భావిస్తున్నారు. ఇందుకోసం అంతర్జాతీయ పంపిణీ సంస్థలతో ముందస్తు చర్చలు జరుగుతున్నాయి. రాజమౌళికి ఉన్న అంతర్జాతీయ గుర్తింపు ఈ ప్రక్రియను సులభతరం చేస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

మొత్తంగా మహేష్ బాబు రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ చిత్రం ఇప్పటికే ప్రపంచ స్థాయిలో విశేష ఆసక్తిని రేకెత్తిస్తోంది. అభిమానులు ఈ సినిమాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# మాస్ లుక్ లో ఫరియా అబ్దుల్లా

హైదరాబాద్, మన గళం, సినిమా : టాలీవుడ్‌లో 'చిట్టి'గా పేరు తెచ్చుకున్న ఫరియా అబ్దుల్లా హిట్ కోసం చాలా కాలంగా ఎదురుచూస్తోంది. 'జాతిరత్నాలు' సినిమాతో మొదటి ప్రయత్నంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె, ఆ తర్వాత వచ్చిన చిత్రాలతో ఆ స్థాయిలో విజయాన్ని కొనసాగించలేకపోయింది. వరుసగా సినిమాలు చేసినప్పటికీ ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ఆమె కెరీర్ కొంత మందగించింది. తరువాత వచ్చిన 'మత్తు వదలరా 2' సినిమా కొంతవరకు గుర్తింపు తీసుకొచ్చినా, అది పెద్ద హిట్‌గా నిలవలేదు. చివరిగా చేసిన సినిమాలు కూడా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోవడంతో ఫరియా కొత్త మార్గాన్ని ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం ఆమె 'భగవంతుడు' అనే సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా టీజర్ ఇటీవల విడుదల కాగా, అందులో ఫరియా పూర్తిగా భిన్నమైన మాస్ లుక్‌లో కనిపించింది. ఇప్పటివరకు క్యూట్, గ్లామర్ పాత్రల్లో కనిపించిన ఆమె, ఈసారి బోల్డ్ మరియు మాస్ టచ్ ఉన్న పాత్రలో కనిపించడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ మార్పు ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ సినిమాలో ఫరియా పాత్రకు మంచి ప్రాధాన్యం ఉందని, కథలో కీలకంగా ఉంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. తన ఇమేజ్‌ను మార్చుకోవాలనే ఉద్దేశంతోనే ఈ తరహా పాత్రను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. మాస్ పాత్రలో ఆమె ఎలా మెప్పిస్తుందన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇక సోషల్ మీడియాలో కూడా ఫరియా అబ్దుల్లా చురుకుగా ఉంటూ తన ఫోటోలు, వీడియోలతో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఈసారి కొత్త లుక్, కొత్త పాత్రతో ఆమె ప్రేక్షకుల ముందుకు వస్తుండటంతో అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్నారు. మొత్తంగా చూస్తే, 'భగవంతుడు' సినిమా ఫరియా అబ్దుల్లా కెరీర్‌కు కీలకంగా మారే అవకాశముంది. ఈ సినిమాతో ఆమె మళ్లీ విజయపథంలోకి వస్తుందా లేదా అన్నది విడుదల తర్వాతే స్పష్టత రానుంది.



## రాజకీయ పోస్టులకు కోటి ఫైన్




లాహోర్, మన గళం : పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆటగాళ్లపై కఠిన నియమాలు అమలు చేయడానికి సిద్ధమైంది. ఇకపై సోషల్ మీడియాలో రాజకీయపరమైన పోస్టులు పెడితే కనీసం కోటి రూపాయల జరిమానా విధిస్తామని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణం పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ నసీం షా చేసిన వివాదాస్పద పోస్టే. పంజాబ్ ముఖ్యమంత్రి మరియం నవాజ్‌పై సోషల్ మీడియాలో వ్యంగ్య వ్యాఖ్యలు చేసినందుకు అతడిపై సుమారు రూ.2 కోట్ల జరిమానా విధించింది బోర్డు. పాకిస్థాన్ సూపర్ లీగ్ ప్రారంభ మ్యాచ్ సందర్భంగా మరియం నవాజ్ ప్రత్యేక అతిథిగా హాజరైన నేపథ్యంలో, ఆమెకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంపై నసీం షా చేసిన పోస్ట్ తీవ్ర వివాదానికి దారితీసింది. తరువాత ఆ పోస్టును తొలగించి, తన అకౌంట్ హ్యాక్ అయిందని చెప్పినప్పటికీ బోర్డు ఆ వాదనను తిరస్కరించింది. ఈ ఘటనపై విచారణ జరిపిన పీసీబీ క్రమశిక్షణ కమిటీ, సెంట్రల్ కాంట్రాక్ట్ నిబంధనలు మరియు సోషల్ మీడియా మార్గదర్శకాలను అతడు ఉల్లంఘించినట్లు తేల్చింది. దీంతో భారీ జరిమానా విధించింది. నసీం షా బేషరతుగా క్షమాపణ చెప్పినట్లు కూడా వెల్లడించింది. ఈ పరిణామాల నేపథ్యంలో అన్ని కాంట్రాక్ట్ ఆటగాళ్లకు బోర్డు కఠిన హెచ్చరికలు జారీ చేసింది. ఇకపై రాజకీయాలకు సంబంధించిన ఏ పోస్టు అయినా ముందస్తు అనుమతి లేకుండా పెట్టకూడదని ఆదేశించింది. నిబంధనలు ఉల్లంఘిస్తే కనీసం కోటి రూపాయల ఫైన్‌తో పాటు మరింత కఠిన చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేసింది.

## బాల్ ట్యాంపరింగ్‌కు నిషేధం




లాహోర్ ,మన గళం : పాకిస్థాన్ సూపర్ లీగ్ 2026లో బాల్ ట్యాంపరింగ్ ఘటన కలకలం రేపింది. పాకిస్థాన్ క్రికెటర్ ఫఖర్ జమాన్‌పై రెండు మ్యాచ్‌ల నిషేధం విధించారు. పీఎస్ఎల్ నియమావళిని ఉల్లంఘించినందుకు అతడిపై ఈ చర్యలు తీసుకున్నట్లు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. బంతి ఆకృతిని మార్చేందుకు ప్రయత్నించడం ద్వారా ఆర్టికల్ 2.14ను అతడు ఉల్లంఘించినట్లు గుర్తించారు. మార్చి 29న కరాచీ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లాహోర్ ఖలందర్స్ తరఫున ఆడుతున్న ఫఖర్ జమాన్ ఈ తప్పిదానికి పాల్పడ్డాడు. అతడి ప్రవర్తనను గమనించిన అంపైర్లు వెంటనే స్పందించి, లాహోర్ జట్టుకు 5 పరుగుల పెనాల్టీ విధించారు. అదనంగా బంతిని మార్చి ఆటను కొనసాగించారు.

ఈ ఘటనపై ఫీల్డ్ అంపైర్లు షాహిద్ సైకత్, ఫైజల్ ఖాన్ అఫ్రీది, టీవీ అంపైర్ ఆసిఫ్ యాకూబ్, ఫోర్త్ అంపైర్ తారిక్ రషీద్‌లు క్రమశిక్షణ కమిటీకి నివేదిక సమర్పించారు.

విచారణ అనంతరం ఫఖర్ జమాన్‌పై రెండు మ్యాచ్‌ల నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటన మరోసారి క్రికెట్‌లో క్రమశిక్షణ, నిబంధనల ప్రాముఖ్యతను గుర్తు చేసింది.

## రాజస్థాన్ టాప్‌లో



గువాహటి, ,మన గళం : ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభంలోనే పాయింట్ల పట్టిక ఆసక్తికరంగా మారింది. చెన్నై సూపర్ కింగ్స్‌పై భారీ విజయంతో రాజస్థాన్ రాయల్స్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. మూడు మ్యాచ్‌లు పూర్తికాకముందే నెట్ రన్ రేట్ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. గువాహటిలో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ బౌలర్లు అద్భుతంగా రాణించడంతో చెన్నై జట్టు కేవలం 127 పరుగులకే పరిమితమైంది. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని రాజస్థాన్ కేవలం 12.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. ఈ భారీ విజయంతో ఆ జట్టుకు నెట్ రన్ రేట్‌లో భారీ లాభం దక్కింది. ఈ మ్యాచ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ. కేవలం 15 ఏళ్ల వయసులోనే 15 బంతుల్లో అర్ధశతకం సాధించి సంచలనం సృష్టించాడు. అతని వేగవంతమైన ఇన్నింగ్స్ వల్ల రాజస్థాన్ లక్ష్యాన్ని అత్యంత వేగంగా చేరుకుంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో రాజస్థాన్ రాయల్స్ +4.171 నెట్ రన్ రేట్‌తో మొదటి స్థానంలో ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు +2.907 రన్ రేట్‌తో రెండో స్థానంలో ఉండగా, ముంబై ఇండియన్స్ +0.687 రన్ రేట్‌తో మూడో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు ఈ ఓటమితో చెన్నై సూపర్ కింగ్స్ తీవ్రంగా నష్టపోయింది. ఆ జట్టు నెట్ రన్ రేట్ -4.171కి పడిపోవడంతో పట్టికలో దిగువ స్థానాలకు చేరింది. ఈ లోటును పూడ్చుకోవాలంటే రాబోయే మ్యాచ్‌ల్లో భారీ విజయాలు సాధించడం తప్పనిసరి. ఇక మంగళవారం ముల్లాన్‌పూర్ వేదికగా పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య జరగనున్న మ్యాచ్‌పై అభిమానుల దృష్టి నిలిచింది. ఈ మ్యాచ్ ఫలితం పాయింట్ల పట్టికలో మరిన్ని మార్పులకు దారితీయనుంది.

## ధోనీతో మాట్లాడలేదంటే అదే కారణం



చెన్నై, మన గళం : చెన్నై సూపర్ కింగ్స్ రీయూనియన్ కార్యక్రమంలో రవీంద్ర జడేజా, మహేంద్ర సింగ్ ధోనీ ఒకరితో ఒకరు మాట్లాడుకోకపోవడం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారి తీసింది. వీరిద్దరి మధ్య విభేదాలున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జడేజా క్లారిటీ ఇచ్చాడు. ఈ వివాదంపై స్పందించిన జడేజా, తమ మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవని స్పష్టం చేశాడు. “రీయూనియన్‌కు వెళ్లే ముందు మహీ భాయ్‌కు ఫోన్ చేయాలనుకున్నాను. కానీ ఆ సమయంలో ఆయన ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉంది. అక్కడికి వెళ్లిన తర్వాత కూడా కార్యక్రమం చాలా రద్దీగా ఉండటంతో మాట్లాడుకునే అవకాశం రాలేదు. అంతే తప్ప ఎలాంటి గొడవ లేదు” అని తెలిపాడు. ధోనీ ఫోన్ ఎప్పుడూ అందుబాటులో ఉండదని, ఆయనను కలవడం ఫోన్ చేయడానికంటే కష్టమని జడేజా సరదాగా వ్యాఖ్యానించాడు. ఈ వ్యాఖ్యలు అభిమానుల్లో చిరునవ్వులు పూయించాయి. గతంలో ఐపీఎల్ 2022 సమయంలో కెప్టెన్సీ మార్పుల నేపథ్యంలో వీరిద్దరి మధ్య విభేదాలున్నాయని వార్తలు వచ్చాయి. అయితే 2023 ఫైనల్‌లో జడేజా విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించగా, ధోనీ అతడిని ఎత్తుకుని సంబరాలు చేసుకోవడంతో ఆ వార్తలు పూర్తిగా కొట్టివేయబడ్డాయి. ఇప్పుడు మళ్లీ ఇలాంటి చిన్న విషయాలను పెద్దవి చేయవద్దని జడేజా అభిమానులను కోరాడు. ధోనీ తనకు ఎప్పటికీ గురువే అని, ఆయనపై గౌరవం ఎప్పటికీ తగ్గదని స్పష్టం చేశాడు. ఈ వివరణతో అభిమానులు ఊపిరి పీల్చుకుంటున్నారు.

## ఐపీఎల్‌లో విషాదం




ముంబై, మన గళం : ఐపీఎల్ 2026 సందడి మధ్య విషాద ఘటన చోటుచేసుకుంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి కోసం బ్రాడ్‌కాస్ట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న బ్రిటన్ పౌరుడు ఇయాన్ విలియమ్స్ లాంగ్‌ఫోర్డ్ ముంబైలోని హోటల్ గదిలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది మార్చి 24 నుంచి ముంబైలోని ఓ ప్రముఖ హోటల్‌లో ఉంటున్న ఇయాన్, మార్చి 29న వాంఖడే స్టేడియంలో జరిగిన ముంబై ఇండియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ మ్యాచ్ అనంతరం తన గదికి వెళ్లారు. అయితే మరుసటి రోజు ఉదయం హోటల్ సిబ్బంది పలుమార్లు సంప్రదించినప్పటికీ స్పందన రాకపోవడంతో అనుమానం వచ్చింది. దీంతో సిబ్బంది మాస్టర్ కీతో గది తలుపులు తెరిచి చూడగా, ఆయన అపస్మారక స్థితిలో నేలపై పడి ఉన్నారు. వెంటనే హోటల్ వైద్యుడిని పిలవగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై మెరైన్ డ్రైవ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మరణానికి గల కారణాలపై విచారణ కొనసాగుతోంది. హోటల్ గదిలోని ఆధారాలు, సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తున్న పోలీసులు, ఇది సహజ మరణమా లేక ఇతర కారణాల వల్ల జరిగిందా అనే కోణంలో విచారణ చేస్తున్నారు. విదేశీ పౌరుడు కావడంతో ఈ విషయాన్ని బ్రిటన్ రాయబార కార్యాలయానికి కూడా తెలియజేశారు. ఇయాన్ చివరిసారిగా పనిచేసిన మ్యాచ్‌లో కోల్‌కతా జట్టు భారీ స్కోరు నమోదు చేయగా, ముంబై ఇండియన్స్ ఆ లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించింది. స్టేడియంలో అభిమానులు సంబరాల్లో మునిగిపోయిన సమయంలో, తెర వెనుక పనిచేసే సాంకేతిక నిపుణుడు ఇలా మృతి చెందడం క్రికెట్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది.

## సీఎస్‌కేపై జడేజా భావోద్వేగం



గువాహటి, మన గళం : ఐపీఎల్ 2026 సీజన్‌ను రాజస్థాన్ రాయల్స్ ఘన విజయంతో ప్రారంభించిన మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో మెరిసిన రవీంద్ర జడేజా, తన మాజీ జట్టు చెన్నై సూపర్ కింగ్స్‌పై ఆడటం గురించి భావోద్వేగంగా స్పందించాడు. 12-13 సంవత్సరాల పాటు ప్రాతినిధ్యం వహించిన సీఎస్‌కేను విడిచి రావడం తనకు చాలా కష్టంగా అనిపించిందని చెప్పాడు. మ్యాచ్ అనంతరం మాట్లాడిన జడేజా, “రాజస్థాన్ పింక్ కలర్ నచ్చింది.. పసుపు రంగు కొంచెం పాతదైపోయిందనిపిస్తోంది.. కానీ ఇది సరదాగా చెప్పిన మాట మాత్రమే. నిజానికి సీఎస్‌కేను విడిచి రావడం మొదట్లో చాలా ఎమోషనల్‌గా అనిపించింది. అయితే క్రికెట్ ప్రయాణంలో మార్పులు సహజం. వాటిని అంగీకరించాల్సిందే” అని తెలిపాడు. అండర్-19 ప్రపంచకప్ తర్వాత తన ఐపీఎల్ కెరీర్ రాజస్థాన్ జట్టుతోనే ప్రారంభమైందని, తొలి సీజన్‌లోనే టైటిల్ గెలిచిన జ్ఞాపకాలు తనకు ఎప్పటికీ ప్రత్యేకమని జడేజా గుర్తుచేసుకున్నాడు. ఇప్పుడు మళ్లీ అదే జట్టులో చేరడం ఆనందంగా ఉందని, తన అనుభవాన్ని జట్టుతో పంచుకుంటూ ముందుకు సాగుతానని చెప్పాడు. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ బౌలర్లు రాణించడంతో చెన్నై జట్టు 127 పరుగులకే పరిమితమైంది. పిచ్ బౌలర్లకు అనుకూలంగా ఉండటంతో తాను సరైన లైన్లలో బౌలింగ్ చేసి విజయాన్ని సాధించగలిగానని జడేజా వివరించాడు. శివమ్ దూబే వికెట్ తీసిన తర్వాత చేసిన సెలబ్రేషన్‌పై కూడా స్పందిస్తూ, “దూబే లాంటి బ్యాటర్ మొదటి బంతి నుంచే దాడి చేస్తాడు. అతను నన్ను సిక్స్ కొట్టిన తర్వాత నేను వ్యూహం మార్చాను. వైడ్‌గా బౌలింగ్ చేయడంతో అతను తప్పు చేశాడు. సీఎస్‌కేలో ఉన్నప్పుడు కూడా ఇదే విధంగా సెలబ్రేట్ చేసేవాడిని. అందుకే ఇది ‘టు బి కంటిన్యూడ్’ మూమెంట్” అని జడేజా తెలిపాడు.

Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP. Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.